నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

epaper.prabhatasurya.com
15 Aug 2025 - Page 6

# ఎస్‌బిఐ సర్దార్ నగర్ బ్రాంచ్ వారి సౌజన్యంతో ఏర్పాటైన "జనసురక్ష శిబిరం"

షాబాద్ : నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 14)

ఈరోజు షాబాద్ మండలం సరార్ నగర్ గ్రామంలో ఎస్‌బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో విడ్స్ సంస్థ వారి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం, షాబాద్ మరియు ఫారూఖ్ నగర్ తరుపున ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్, కక్లూర్, అంతారం, ఎలికట్ట మరియు కేసారం గ్రామాల నుండి పా ల్గొన్న గ్రామస్తులకు పొదుపు, బడ్జెట్ మరియు ఆర్థిక ప్రణాళి క, బ్యాంకు ఖాతాల రకాలు, కె .వై. సి అప్‌డేట్ మరియు సైబర్ ఆర్థిక నేరాలకు సంబంధించి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు శ్యామ్ ప్రసాద్, తబస్సుమ్, నవనీత, సత్యనారాయణ, హర్షిత రెడ్డి మరియు ప్రసన్న లక్ష్మి ద్వారా 'డిజిటల్ అవేర్‌నెస్ మరియు సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామ్' ఆన్‌లైన్ భద్రత మరియు మోసాల నివారణపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ బెదిరింపులను హైలైట్ చేయడం , బలమైన పాస్‌వర్డ్‌ల ప్రాముఖ్యత, సురక్షిత లావా దేవీలు మరియు సాధారణ నవీకరణల యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పడం జరిగింది. ఈ సెషన్లో పాల్గొన్నవారు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై అవ సరమైన ప్రాముఖ్యత, పొదుపు మరియు సామాజిక భద్రతా పథకాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అదే



విధంగా, సి.ఎస్ .పి ఆపరేటర్ ల ద్వారా ఈ శిబిరంలోనే ఎస్. బి. ఐ. ఖాతాదారులకు రీ -కె. వై. సి, ఆధార్ లింకేజ్, అకౌంట్ ఓపెనింగ్ మరి యు సామాజిక భద్రతా పథకాలైన పి ఎం ఎస్ బి ఐ, పి ఎం జె జె వై, మరియు ఎపివైలను ఆక్టివేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్. బి. ఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ సర్, ఆర్.బి.ఐ జనరల్ మేనేజర్ జ్ఞాన సుప్రబాత్ సర్, ఆర్.బి.ఐ - ఏ జి ఎం రెహ్మాన్ సర్, ఎస్ బి ఐ ఏ జి ఎం విద్యాధర్ సర్, ఎస్ బి ఐ ఆర్‌ఎం నితీష్ కుమార్ సర్, ఎస్ఇఆర్ ఇపి షాబాద్ బాలరాజు సిసి గారు మరియు ఎస్ఇ ఆర్ఇపి విఓఎ సర్దార్ నగర్ మయూరి హాజరైనారు.